సాక్షి
శ్రీసత్యసాయి జిల్లా

ఆదివారం । 16 । జూలై । 2023



చీనీ టన్ను రూ.21 వేలు

అనంతపురం మార్కెట్‌యార్డులో శనివారం చీనీకాయలు టన్ను గరిష్ట ధర రూ.21 వేలు పలికాయి.




లేపాక్షిలో ప్రముఖులు

లేపాక్షి వీరభద్రుని ఆలయాన్ని శనివారం పలువురు ప్రముఖులు సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

8లో

గరిష్టం/కనిష్టం
36.6°/21.4°

జిల్లాలో శనివారం పగలు, రాత్రి ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. గాలివేగం తగ్గింది. ఉక్కపోత పెరిగింది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై అక్కడక్కడ తేలికపాటి వర్షం కురిసింది.



అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

శ్రీ సత్యసాయి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 92913 29249 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే..

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
మడకశిర	రూ. 680/-	పుట్టపర్తి	రూ. 525/-
హిందూపురం	రూ. 525/-	కదిరి	రూ. 725/-
పెనుకొండ	రూ. 520/-	ధర్మవరం	రూ. 725/-

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

న్యూస్‌రీల్

నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయండి



రామగిరి: సచివాలయ భవనాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

చెన్నేకొత్తపల్లి/రామగిరి: ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. శనివారం ఆయన చెన్నేకొత్తపల్లి మండల పరిధిలోని మేడాపురం, వెంకటంపల్లి, చెన్నేకొత్తపల్లి, రామగిరి మండలంలోని రామగిరి, కుంటిమద్ది, నసనకోట గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న సచివాలయ, రైతు భరోసా, వైఎస్సార్ విలేజ్ క్లినిక్ భవనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బిల్లులు సకాలంలో చెల్లిస్తున్నామని, నిర్మాణాలన్నీ రెండు నెలల్లోపు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. వీలైనంత త్వరగా నిర్మాణాలు పూర్తయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కలెక్టర్ వెంట ధర్మవరం ఆర్డీఓ తిప్పే నాయక్, పీఆర్ ఎస్ఈ గోపాల్‌రెడ్డి, ఈఈ మురళీమోహన్, చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ షాబుద్దీన్, చెన్నేకొత్తపల్లి జెడ్పీటీసీ సభ్యుడు గోవిందరెడ్డి తదితరులు ఉన్నారు.

నిత్యావసరాలు అందుబాటులో ఉండాలి

- జిల్లా వ్యాప్తంగా స్టాళ్లు ఏర్పాటు చేయాలి
- జాయింట్ కలెక్టర్ చేతన్



మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ చేతన్

పుట్టపర్తి అర్బన్: నిత్యావసరాల ధరలు ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా చూడాలని జాయింట్ కలెక్టర్ చేతన్ ఆదేశించారు. శనివారం ఆయన కలెక్టరేట్‌లో హోల్‌సేల్ వ్యాపారులు, రైస్ మిల్లర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ నిత్యావసర వస్తువులు మార్కెట్‌లో ఎక్కువ ధరలు ఉన్నాయన్నారు. అందువల్ల జిల్లాలోని 7 మున్సిపాలిటీల పరిధిలో నిత్యావసర సరుకుల స్టాల్లు ఏర్పాటు చేసి మార్కెట్‌కన్నా తక్కువ ధరలకు సరుకులు అందించాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకు కిలో సోనా మసూరి, బీపీటీ బియ్యం రూ.44, కందిపప్పు కిలో రూ.135 చొప్పున విక్రయించాలన్నారు. వ్యాపారులంతా ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో డీఎస్ఓ వంశీకృష్ణారెడ్డి, మార్కెటింగ్ ఏడీ మూర్తి, హిందూపురం హోల్‌సేల్ ఫుడ్ గ్రెయిన్స్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గోవర్దన్ గుప్తా, సీఎస్‌డీటీలు, హోల్‌సేల్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు, డీలర్లు పాల్గొన్నారు.

ఆర్టీఏలో చెల్లింపులన్నీ ఆన్‌లైన్‌లోనే



పెనుకొండ: ఆర్టీఏ లావాదేవీలన్నీ ఇకనుంచీ ఆన్‌లైన్‌లో జరుగుతాయని జిల్లా రవాణా శాఖ అధికారి ఎన్. కరుణాసాగర్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర రవాణా కమిషనర్ ఆదేశాల మేరకు రవాణా శాఖలో నగదు లావాదేవీలకు శ్రీకారం చుట్టామన్నారు. పెనుకొండ సరిహద్దు చెక్ పోస్టులో చెల్లించే బోర్డర్ టాక్స్, టెంపరరీ పర్మిట్ ఫీజు, వలంటీర్ టాక్స్, అపరాధ రుసుము ఇక నుంచి ఆన్‌లైన్‌లోనే చెల్లించాల్సి ఉంటుందని, వాహనదారుల సౌకర్యార్థం క్యూ ఆర్ స్కానర్ కూడా అందుబాటులో ఉంచామన్నారు. ఇక నుంచి నేరుగా నగదు స్వీకరణ ఉండదన్నారు.

కలల ప్రాజెక్టుపై పచ్చ కుట్ర

- జిల్లేడుబండ ప్రాజెక్టును స్వాగతిస్తున్న అన్నదాతలు
- రిజర్వాయర్ కట్ట పనులు మాత్రమే చేపడుతున్న అధికారులు
- రైతుల భూముల్లో ఇప్పటి వరకు ఎలాంటి పనులూ జరగని వైనం
- అయినా నిర్వాసితుల గోడు పట్టించుకోలేదని ఈనాడు అసత్య కథనం
- మెరుగైన పరిహారం అందించేందుకు చర్యలు చేపడుతున్న జిల్లా యంత్రాంగం
- భూసేకరణకు మొదటివిడతగా రూ.80 కోట్లతో ప్రతిపాదనలు పంపిన అధికారులు



జిల్లేడు బండ ప్రాజెక్టు పనులు చేపడుతున్న దృశ్యం

ఫ్యాక్ట్ చెక్

అనంతపురం సెంట్రల్: కరువు ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే సదుద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముదిగుబ్బ మండలంలో జిల్లేడు బండ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే ధర్మవరం, పుట్టపర్తి నియోజకవర్గాల్లో తాగునీటి ఇబ్బందులు శాశ్వతంగా పరిష్కారం కావడంతో పాటు సుమారు 23 వేల ఎకరాల భూమి సాగులోకి రానుంది. ఇంతటి బృహత్తర ప్రాజెక్టు రావడంతో రెండు నియోజకవర్గాల ప్రజల నుంచి హర్షాతిరేకాలు వ్యక్తమవుతుంటే.. ప్రజల గోడు పట్టించుకోవడం లేదంటూ 'పచ్చ'పత్రిక అచ్చేసింది. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఇప్పటి వరకూ ఏ ఒక్కరైతూ నష్టపోయిన దాఖలాలు లేవు. కాగా నిర్వాసితుల గోడు పట్టించుకోవడం లేదంటూ ఈనాడు తప్పుడు రాతలు రాసింది. రైతులకు మెరుగైన పరిహారం ఇప్పించాలనే ఉద్దేశంతో స్థానిక ఎమ్మెల్యే, హంద్రీ–నీవా అధికారులు కసరత్తు చేస్తున్నారు.

సీఎం జగన్ చొరవతో ప్రాజెక్టు..

వర్షాధారంపైనే ఆధారపడిన ధర్మవరం, పుట్టపర్తి నియోజకవర్గాలను సస్యశ్యామలం చేసేందుకు సీఎం వైఎస్ జగన్ జిల్లేడుబండ ప్రాజెక్టుకు నాంది పలికారు. 2020 సెప్టెంబర్‌లో రూ.680 కోట్లతో పరిపాలన ఆమోదం ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన ఓ కాంట్రాక్టు సంస్థ ఇప్పటికే పనులు మొదలుపెట్టింది. ధర్మవరం నియోజకవర్గంలో ముదిగుబ్బ, బత్తలపల్లి, తాడిమర్రి, ధర్మవరం మండలాలు, పుట్టపర్తి నియోజకవర్గంలోని బుక్కపట్నం మండలంలో 23 వేల ఎకరాలకు సాగునీరందించే విధంగా ప్రాజెక్టు రూపకల్పన చేశారు. హంద్రీ–నీవా మెయిన్ కెనాల్ 377వ కిలోమీటరు (బుక్కపట్నం మండలం మారాల సమీపంలో) వద్ద రెగ్యులేటర్ ఏర్పాటు చేసి జిల్లేడు బండ ప్రాజెక్టుకు కృష్ణా జలాలను విడుదల చేయనున్నారు. 2.41 టీఎంసీల నీళ్లు గ్రావిటీ ద్వారా రానున్నాయి.

మెరుగైన పరిహారం కోసం కసరత్తు..

కాంట్రాక్టు సంస్థ 2022 జూన్‌లో పనులు మొదలు పెట్టింది. ప్రస్తుతం రిజర్వాయర్ కట్ట నిర్మాణ పనులు చేస్తోంది. 2.41 టీఎంసీల నీరు నిల్వ చేసేందుకు సుమారు 7.2 కిలోమీటర్ల మేర కట్ట నిర్మించాల్సి వస్తోంది. భూములకు సాగునీరు అందించడానికి ముదిగుబ్బ మండలంలోని మంగళ మడక, చాగాపురం, గుంజేపల్లి, బుక్కపట్నం మండలం కృష్ణాపురం గ్రామాల పరిధిలో భూ సేకరణ చేయాల్సి ఉంది. 2,327 ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. ప్రస్తుతం కట్ట నిర్మాణ పనులు మాత్రమే చేస్తున్నారు. రైతుల భూముల్లో ఎలాంటి పనులూ చేపట్టలేదు. అయినప్పటికీ రైతులకు త్వరితగతిన పరిహారం ఇప్పించడానికి, అది కూడా మెరుగ్గా అందించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే భూసేకరణకు మొదటి విడతగా ఎల్‌ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) బడ్జెట్ కోసం రూ. 80 కోట్లకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో పరిహారం అందించడంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశముందని హంద్రీ–నీవా అధికారవర్గాలు వెల్లడించాయి.

భూగర్భజలాలు పెరుగుతాయి



జిల్లేడు బండ ప్రాజెక్టు సమీపంలో మా భూములున్నాయి. ఇప్పటి వరకు వర్షాధారంపైనే ఆధారపడి పంటలు సాగు చేస్తున్నాం. రిజర్వాయర్‌లోకి నీరు వస్తే సమీపంలోని అన్ని గ్రామాల్లో భూగర్భజలాలు అభివృద్ధి చెందుతాయి. మా భూముల్లో కూడా బోర్లు వేసుకొని పంటలు సాగు చేసుకుంటాం.

– శివప్రసాద్, రైతు, ముదిగుబ్బ

రైతుల్లో సంతోషం



జిల్లేడుబండ ప్రాజెక్టు కింద ఎడమ కాలవ పరిధిలో నాకు ఐదు ఎకరాల పొలం ఉంది. వర్షాధార పంటలు వేసుకుంటుండటంతో ఒకసారి పంటలు పండితే ఐదారేళ్లు నష్టాలు వస్తున్నాయి. ప్రాజెక్టు పూర్తయితే ఆయకట్టు కిందే పంటలు సాగు చేసుకుంటాం. నేనొక్కడినే కాదు మా గ్రామంలో ప్రతి రైతూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు. ప్రాజెక్టు పనులు జరుగుతుంటే రైతుల్లో సంతోషం కనిపిస్తోంది.

– వేణుగోపాల్‌రెడ్డి, జొన్నలకొత్తపల్లి, ముదిగుబ్బ మండలం

చకచకా ప్రాజెక్టు పనులు



జిల్లేడు బండ ప్రాజెక్టు బృహత్తరమైనది. వర్షాధారంపై ఆధారపడిన ప్రాంతాల్లోకి కృష్ణా జలాలు వస్తే ఆ ప్రాంతమంతా సస్యశ్యామలమవుతుంది. ప్రాజెక్టు పనులు చకచకా జరుగుతున్నాయి. మూడేళ్లలో పూర్తి చేసి ఆయకట్టుకు నీరివ్వాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. భూములు కోల్పోయిన రైతులకు త్వరలో పరిహారం ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నాం. మొదటి విడత పరిహారం అందించడానికి రూ.80 కోట్లతో ప్రతిపాదనలు పంపాం.

– దేనానాయక్, ఎస్‌ఈ, హంద్రీ–నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు

పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం

- జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు



మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పుట్టపర్తి అర్బన్: జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే ఔత్సాహికులకు అవసరమైన సహాయ సహకారాలతో పాటు తగిన ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ అరుణ్‌బాబు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్టాండప్ ఇండియా, పీఎంఈజీపీ కింద జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చే వారికి రుణాలు మంజూరు చేయాలన్నారు. సింగిల్ డెస్క్ పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను గడువులోపు పరిష్కరించాలన్నారు. జగనన్న బడుగు వికాసం కింద దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సంబంధించి 16 క్లెయిమ్‌లకు మూలధన పెట్టుబడి సబ్సిడీ మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 'వన్ డిస్ట్రిక్ వన్ ప్రాడక్ట్' కింద ధర్మవరం పట్టు చీరలు, పావడాలు ఎంపిక చేశామన్నారు. ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ యూనిట్లు సక్రమంగా పని చేస్తున్నాయా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం 'ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ 2020–23' కింద బీసీ మహిళ, పురుషుల కేటగిరీలకు సంబంధించి 9 క్లెయిమ్‌లకు మూలధన పెట్టుబడి సబ్సిడీ మంజూరుకు కమిటీ ఆమోదం తెలిపింది. సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చాంద్‌బాషా, ఏపీఎస్‌పీడీసీఎల్ డీఈఈ మోసెస్, పర్యావరణ శాఖ అధికారి కిషోర్‌రెడ్డి, సోషల్ వెల్ఫేర్ డీడీ శివరంగప్రసాద్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మురళీమోహన్, లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణకుమార్, ఏపీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ బీఎం వెంకట్‌మహేష్, జిల్లా కోఆర్డినేటర్ ప్రసాద్, నాబార్డ్ డీడీఎం అనురాధ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అమ్మలకే అమ్మ

- 108లో ఇద్దరు గర్భిణులకు ప్రసవాలు



తుమ్మల గ్రామానికి చెందిన నందినికి పుట్టిన బిడ్డను చూపుతున్న 108 సిబ్బంది



ముదిగుబ్బ మండలం కొదవండ్లపల్లికి చెందిన పద్మావతికి జన్మించిన బిడ్డను చూపుతున్న 108 ఉద్యోగి బాలఓబిలేసు

ముదిగుబ్బ: ఆపత్కాలంలో ప్రాణాలు పోసే 108 వాహనం అత్యవసర సమయంలో ఇద్దరు గర్భిణులకు అమ్మలా మారి సేవలందించింది. నిండు గర్భిణులైన వారికి మాతృత్వాన్ని ప్రసాదించింది. వివరాల్లోకి వెళితే... ధర్మవరం మండల పరిధిలోని తుమ్మల గ్రామానికి చెందిన నందిని అనే గర్భిణికి శుక్రవారం అర్ధరాత్రి పురిటినొప్పులు ప్రారంభమయ్యాయి. కుటుంబీకులు 108కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వగా, వెంటనే ముదిగుబ్బ వాహనం అందుబాటులోకి వచ్చింది. బత్తలపల్లి ఆర్డీటీ ఆస్పత్రికి తరలిస్తుండగా...మార్గ మధ్యంలోనే ఆమెకు నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో 108 సిబ్బంది వాహనంలోనే ప్రసవం చేశారు. అనంతరం ఆర్డీటీ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం తల్లీబిడ్డ ఆరోగ్యం ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు. అలాగే ముదిగుబ్బ మండలం కొడవండ్లపల్లి గ్రామానికి చెందిన పద్మావతిని శనివారం ఉదయం ప్రసవం కోసం ముదిగుబ్బ ప్రభుత్వాస్పత్రికి తీసుకొస్తుండగా మార్గమధ్యంలోనే పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో 108 సిబ్బంది మల్లేసు, బాల ఓబిలేసు వాహనంలోనే ఆమెకు ప్రసవం చేసి ఆస్పత్రికి తరలించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నట్లు తెలిపారు. ఇలా ఇద్దరు మహిళలకు సకాలంలో పురుడుపోసిన 108 సిబ్బందిని, సేవలు అందుబాటులో తీసుకువచ్చిన ప్రభుత్వానికి కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

రుబాబు గౌడ

- ట్రీపట్టాతో డ్వామా నర్సరీ కబ్జా చేసిన టీడీపీ నేత
- 1.52 ఎకరాలు తనదేనంటూ ఎదురుదాడి
- ఏళ్లు గడిచినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు





డ్వామా నర్సరీ స్థలం ఆక్రమించి కంచె వేసిన దృశ్యం

సాక్షి, పుట్టపర్తి: ప్రభుత్వ స్థలంలోని ఈతచెట్లపై హక్కు కోసం ప్రభుత్వం ఇచ్చిన 'ట్రీ పట్టా'తో టీడీపీ నేత బాబుగౌడ ఏకంగా స్థలానికే ఎసరు పెట్టారు. పుట్టపర్తి సమీపంలోని బీడుపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలో ఉన్న డ్వామా నర్సరీలోని 1.52 ఎకరాలకు కంచె వేసుకుని సొంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. దీనిపై 2022 డిసెంబరు 7న 'సాక్షి' కథనం ప్రచురించింది. అయినా అధికారుల్లో చలనం రాలేదు. డ్వామా అధికారులు కూడా రెవెన్యూ శాఖాధికారులకు ఫిర్యాదు చేసి చేతులుదులుపుకున్నారు. దీనివెనుక భారీ తతంగమే జరిగినట్లు తెలుస్తోంది.

ఆక్రమణ ఇలా...

పుట్టపర్తి మండలం కప్పలబండ సర్వే నంబరు 16–1 సర్వే నంబరులో 5.35 ఎకరాల్లో డ్వామా (జిల్లా నీటి యాజమాన్య సంస్థ)కు చెందిన నర్సరీ 1994 నుంచి కొనసాగుతోంది. 2009 సంవత్సరంలో బ్రాహ్మణపల్లికి చెందిన ఈడిగ రామచంద్రప్ప 16–5 సర్వే నంబరుతో నర్సరీలోని 1.52 ఎకరాలకు అధికారులు ట్రీ పట్టా కింద ఇచ్చారు. ప్రస్తుతం ఆయన లేరు. అయితే ఆయన తనయుడు ఈడిగ బాబు గౌడ ఆ భూమి తమదేనంటూ ఆధీనంలోకి తెచ్చుకున్నాడు. కొందకు అధికారులు చర్యలు సిద్ధమైనా...డ్వామాలోని కొందరు ఉద్యోగులు పూర్తిగా సహకరిస్తున్నట్లు తెలుస్తోంది. ఈక్రమంలో అతడు అప్రమత్తమై రెవెన్యూ అధికారులకు లంచం ఇస్తూ రాద్ధాంతం లేకుండా చేస్తున్నాడని సమాచారం. ఆరోపణలకు తగ్గట్టుగానే అధికారులు కూడా ఆస్థలంవైపు కన్నెత్తి చూడటం లేదు.

ట్రీ పట్టా అంటే..

ఈత చెట్లు, ఇతర ఫలాల చెట్లు ఉన్న ప్రాంతాన్ని ఏడాది గడువుతో ప్రభుత్వం ట్రీ పట్టా ఇస్తుంది. ఆ కాల వ్యవధిలో పట్టా పొందిన వ్యక్తి కేవలం ఆ చెట్ల నుంచి ఫలాలను తీసుకునే అధికారం మాత్రమే ఉంటుంది. భూమిపై ఎలాంటి హక్కూ ఉండదు. చెట్లు ఉన్నన్ని రోజులు.. ఏడాదికి ఓసారి రెన్యువల్ చేసుకుంటూ చెట్ల నుంచి వచ్చే ఫలాలు తీసి విక్రయించి జీవనం సాగించుకోవచ్చు. ఏ సమయంలో అయినా.. సంబంధిత అధికారులు అనుమతులు రద్దు చేయవచ్చు.

అధికారుల అలసత్వంతోనే..

రెవెన్యూ అధికారులు అలసత్వంతోనే బాబుగౌడ డ్వామా స్థలాన్ని దర్జాగా కబ్జా చేసినట్లు తెలుస్తోంది. సొంతంగా కంచె వేసుకుని కొబ్బరి చెట్లు నాటినా.. రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. మరోవైపు డ్వామా నర్సరీలోని ఈత చెట్ల వద్ద ఫొటోలు దిగిన మరికొందరు కూడా కల్లు దుకాణాలకు అనుమతులు పొందారు. దీనిపై ఎక్సైజ్ అధికారులు చేతివాటం ప్రదర్శించారనే ఆరోపణలున్నాయి.

రెవెన్యూ అధికారులకు చెప్పాం



బీడుపల్లి నర్సరీ మొత్తం డ్వామాకు చెందినదే. సర్వే నంబరు 16–1లో మొత్తం 5.35 ఎకరాల్లో నర్సరీ ఉంది. బాబుగౌడ తండ్రి రామచంద్రప్పకు గతంలో ట్రీ పట్టా ఇచ్చారు. దాని ఆధారంగా 1.52 ఎకరాలు కాజేసేందుకు బాబుగౌడ ప్రయత్నిస్తున్నాడు. దీనిపై కలెక్టర్, పోలీసులకు తెలియజేశాం. ట్రీ పట్టా ఉన్నంత మాత్రాన భూమి వారి సొంతం కాదు.

– రామాంజనేయులు, పీడీ, డ్వామా

10th/ఇంటర్ ఫెయిల్
పాస్ గ్యారంటీ కోచింగ్
తేజ రఘువీర టవర్స్, అనంతపురము 9948567527, 9490859421

BANK | SSC
CLERKS/POs | CGL/CHSL
NEW BATCH: 17 JULY-2023 @ 10 AM & 3 PM
Sreedhar's COLLEGE FOR COMPETITIVE EXAMS
ANANTAPUR Ph: 08554-241007 Cell: 9849397279

10th / ఇంటర్ ఫెయిల్
శేఖర్ కోచింగ్ సెంటర్
C/o. PRK జూనియర్ కాలేజ్
3వ రోడ్డు, Opp. G.R. ఫంక్షన్ హాల్, ATP
9440045441 హాస్టల్ కలదు
Open 10th, INTER / DEGREE కలదు

B.Com+CA/CMA
FOUNDATION/ INTER
(LONG TERM)
Batch : 07-08-2023
TIRUPATI Emeralds
9866091484



- రేపు ఎస్కేయూ 21వ స్నాతకోత్సవం
- ముఖ్య అతిథిగా చాన్సలర్/గవర్నర్ నజీర్ రాక
- విశిష్ట అతిథిగా ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి
- 9,150 మందికి స్నాతకోత్సవ పట్టాలకు గవర్నర్ ఆమోద ముద్ర
- ప్రతిభ కనబరిచిన 57 మంది విద్యార్థులకు మెడల్స్ ప్రదానం
- స్నాతకోత్సవానికి ముస్తాబవుతున్న యూనివర్సిటీ

విద్యా సౌరభం



9150 మందికి డిగ్రీల ప్రదానం

అనంతపురం: రాష్ట్రంలో అగ్రగామి యూనివర్సిటీల్లో ఒకటైన ఎస్కేయూ 21వ స్నాతకోత్సవానికి సిద్ధమైంది. సోమవారం అట్టహాసంగా స్నాతకోత్సవ సంబరం జరగనుంది. ఏపీ గవర్నర్/యూనివర్సిటీల చాన్సలర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఏపీ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె.హేమచంద్రారెడ్డి విశిష్ట అతిథిగా రానున్నారు. 2003–04లో శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవానికి అప్పటి గవర్నర్ సుర్జీత్‌సింగ్ బర్నాలా హాజరయ్యారు. తర్వాత 20 ఏళ్లకు గవర్నర్ పాల్గొంటుండటం గమనార్హం. అందులోనూ హంగూ ఆర్భాటాలు లేకుండా గవర్నర్ సాదాసీదాగా పర్యటించనుండటం విశేషం.

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవంలో 9,150 మందికి డిగ్రీలు ప్రదానం చేయనున్నారు. ఇందులో 1,143 పీజీ, ఎంఫిల్, పీహెచ్‌డీ, యూజీ 6,794, దూరవిద్య పీజీ, యూజీ, బీఈడీ 1,213 స్నాతకోత్సవ పట్టాలకు గవర్నర్/చాన్సలర్ ఆమోద ముద్ర వేశారు.

విభాగాల వారీగా...

బీఎస్సీ విభాగంలో 3,375 మందికి, బీఏ 408, బీకాం 2,390, బీఈడీ 265, బీ ఫార్మసీ 38, బీపీఈడీ 6, బీఎల్ 141, బీటెక్ 171, దూరవిద్య పీజీ 308, యూజీ 852, బీఈడీలో 53 మందికి స్నాతకోత్సవ పట్టా ప్రదానం చేస్తారు.

57 మందికి పతకాలు

స్నాతకోత్సవంలో 2022 విద్యా సంవత్సరానికి సంబంధించి 57 మందికి పతకాలు అందించనున్నారు. ఇందులో బంగారుపతకాలు 39, స్మారక బహుమతులు 12, నగదు బహుమతులు 2, యూనివర్సిటీ ప్రత్యేక బహుమతులు 4 అందజేయనున్నారు.

మహంతేష్‌కు గౌరవ డాక్టరేట్



ఎస్కేయూ 21వ స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్‌ను మహంతేష్ జి. కివాడసన్నవర్ (మహంతేష్ జీ.కే)కు ప్రదానం చేయనున్నారు. కర్ణాటక రాష్ట్రం నేగిన్‌హాళ్‌కు చెందిన మహంతేష్ భారత మాజీ క్రికెటర్. దివ్యాంగుల క్రికెట్ కౌన్సిల్, క్రికెట్ అసోసియేషన్ ఫర్ బ్లైండ్ ఇండియా, వరల్డ్ బ్లైండ్ క్రికెట్ లిమిటెడ్‌కు ఆయన అధ్యక్షుడిగా సేవలందించారు. 2012లో బ్లైండ్ వరల్డ్ టి–20 విజేతగా టీమిండియా నిలవడంలోనూ, 2017లో రెండో స్థానం సంపాదించడంలోనూ కీలక పాత్ర పోషించారు. 2014, 2018లో వరల్డ్ చాంపియన్‌షిప్ పొందడంలో మహంతేష్ కృషి ఎంతో ఉంది. అంధుల క్రికెట్ ఆటకు రూపకల్పన చేసి, ఎంతో మంది క్రీడాకారులను తీర్చిదిద్దారు. సమర్థనం అనే ట్రస్ట్ ద్వారా వేలాదిమంది దివ్యాంగులకు ఉపాధి, విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. 2019లో స్పిరిట్ స్పోర్ట్స్ ఇండియా అవార్డు, దివ్య జ్ఞాన ఎంపవర్‌మెంట్ అవార్డు ఆయన్ని వరించాయి. మహంతేష్ జీకే సేవలు గుర్తించిన గవర్నర్ ఆయన్ను గౌరవ డాక్టరేట్‌కు ఎంపిక చేశారు.

ఆనందంగా ఉంది..



వీసీగా బాధ్యతలు చేపట్టాక మూడోసారి స్నాతకోత్సవం నిర్వహించే అవకాశం దక్కడం ఆనందకరం. స్నాతకోత్సవానికి గవర్నర్ రావడం గర్వకారణం. రెండున్నరేళ్లలో అకడమిక్‌లో పురోగతి సాధించడానికి వీలుగా అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టాం. అధ్యాపకుల్లో మార్పు తెచ్చాం. ఉద్యోగులు సమయపాలన, అంకితభావంతో పనిచేస్తున్నారు. బోధన, పరిశోధనల్లో ఎస్కేయూ రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లోకి అగ్రగామిగా నిలిచింది.

– ప్రొఫెసర్ రామకృష్ణారెడ్డి, వీసీ, ఎస్కేయూ

బాలకృష్ణను సాగనంపుతాం



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ నవీన్‌నిశ్చల్

- ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ నవీన్‌నిశ్చల్

హిందూపురం టౌన్: 2024 ఎన్నికల్లో బాలకృష్ణను చిత్తుగా ఓడించి ఇంటికి సాగనంపుతామని ఎమ్మెల్సీ మహమ్మద్ ఇక్బాల్, రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ నవీన్‌నిశ్చల్ తెలిపారు. శనివారం స్థానిక త్యాగరాజ్‌నగర్‌లో ఓ వైఎస్సార్‌సీపీ నాయకుడు ఇచ్చిన తేనీటి విందులో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామన్నారు. పార్టీ అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. సీఎం జగన్ నిర్ణయమే శిరోధార్యమన్నారు. హిందూపురంలో ఎలాంటి గ్రూపులు లేవని పేర్కొన్నారు. ఉన్నదల్లా సీఎం వైఎస్ జగన్ గ్రూప్ ఒక్కటేనని స్పష్టం చేశారు. పార్టీ పటిష్టత, గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ జెండా హిందూపురంలో ఎగరడం ఖాయమని, సీఎం వైఎస్ జగన్‌కు బహుమతిగా ఇస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్ ఛైర్మన్ జబీవుల్లా, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు కృతజ్ఞతలు

కదిరి అర్బన్: ఆర్టీసీ ఉద్యోగులకు వేతన సవరణ బకాయిలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హరిమోహన్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. కదిరి డిపోలోని 188 మంది కండక్టర్లు, 197 మంది డ్రైవర్లు, 58 మంది గ్యారేజీ సిబ్బందికి రూ. 2.80 కోట్ల మేర బకాయిలు శనివారం బ్యాంకు ఖాతాల్లో జమచేశారని పేర్కొన్నారు. సర్వీసులో ఉంటూ చనిపోయిన ఉద్యోగుల పిల్లలకు అనంతపురం జిల్లాలో అసిస్టెంట్ మెకానిక్‌లుగా అవకాశం కల్పించారని వివరించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తోఫిక్



తీవ్రంగా గాయపడ్డ నరేష్

ధర్మవరం అర్బన్: రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం పాలైన ఘటన పట్టణంలోని కేతిరెడ్డి కాలనీ వద్ద శనివారం జరిగింది. టూటౌన్ పోలీసులు తెలిపిన మేరకు.. పట్టణంలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన తోఫిక్ (20), తన స్నేహితుడు నరేష్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై ఎస్ఎస్ గేటుకు బయలుదేరాడు. కేతిరెడ్డి కాలనీ వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తోఫిక్ అక్కడికక్కడే మృతి చెందాడు. వాహనం నడుపుతున్న నరేష్‌కు తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు ఇద్దరినీ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి తోఫిక్ మృతిని నిర్ధారించారు. నరేష్‌కు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తీసుకెళ్లారు. తోఫిక్ ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్నాడు. ఇంకా పెళ్లికాలేదు. ఈ మేరకు టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

లేపాక్షిలో ప్రముఖులు

లేపాక్షి: పర్యాటక కేంద్రం లేపాక్షిలో వెలసిన వీరభద్రస్వామిని శనివారం ఉదయం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. డిప్యూటీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) అదితి రాయ్ చౌదరి, అదనపు డిప్యూటీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ దేవికానాయర్ దేవాలయాన్ని సందర్శించారు. ఆలయంలోని శిల్పాలు, చిత్రలేఖనాలను తిలకించి ఆనందించారు. వీరభద్రస్వామి, దుర్గాదేవి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ విశిష్టతను తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. హిందూ దేవదాయ, ధర్మాదాయ ఆచారం ప్రకారం వారిని ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి శాలువలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. తహసీల్దార్ బాబుతో పాటు రెవెన్యూ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

'అసెంబ్లీ' కమిటీలో ఎమ్మెల్యే తిప్పేస్వామి

మడకశిర: అసెంబ్లీలో ఏర్పాటు చేసిన మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమ కమిటీలో మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామికి చోటు లభించింది. 12 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీకి శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి మహిళా, శిశు, వికలాంగుల సంక్షేమం కోసం అమలవుతున్న కార్యక్రమాలను కమిటీ సమీక్షిస్తుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిప్పేస్వామి మాట్లాడుతూ మరోసారి సభ్యుడిగా కొనసాగించినందుకు స్పీకర్ తమ్మినేని సీతారాం, సీఎం వైఎస్ జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య

గోరంట్ల: యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పట్టణంలో చోటుచేసుకుంది. సీఐ సుబ్బరాయుడు తెలిపిన మేరకు.. స్థానిక గాంధీ విగ్రహం సమీపంలో విశ్వనాథ్ అనే వ్యక్తి కనకదుర్గ బేకరీ నడుపుతున్నాడు. తమిళనాడు రాష్ట్రం ధర్మపురి జిల్లా సుమన్‌కొల్లై గ్రామానికి చెందిన చిక్క మునిరాజ్ (22) ఇక్కడ చిప్స్ కటింగ్ మాస్టర్‌గా గత నెల 4వ తేదీన చేరాడు. అదే నెల 29 నుంచి కనిపించకుండా పోయాడు. ఈ క్రమంలోనే శనివారం స్థానిక మెయిన్‌బజార్‌లోని గుప్త శెట్టికి చెందిన బేకరి గోదాముపైన గల రూమ్‌లో ఉరికి వేలాడుతూ మునిరాజ్ కనిపించాడు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాట్లు సీఐ తెలిపారు.

జేఏ పోస్టుల అర్హుల జాబితా విడుదల

అనంతపురం అర్బన్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో జూనియర్ అసిస్టెంట్ కమ్ కంప్యూటర్ అసిస్టెంట్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల జాబితాను విడుదల చేసినట్లు అనంతపురం కలెక్టర్ ఎం.గౌతమి తెలిపారు. ఇందుకు సంబంధించి వివరాలను శనివారం ఆమె వెల్లడించారు. ఈ జాబితాను రెండు జిల్లాల పరిధిలోని ఆర్డీఓ, తహసీల్దారు కార్యాలయాలతో పాటు www.ananthapuramu.ap.gov.in వెబ్‌సైట్‌లో ఉంచినట్లు తెలిపారు. జాబితాలో పేరు ఉన్న అభ్యర్థులు ఈ నెల 26న అనంతపురం కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 9 గంటలకు జరిగే సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థులు అన్ని సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ జిరాక్స్ కాపీలను వెంట తీసుకురావాలన్నారు. జాబితాలోని అర్హులకు కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ (సీపీటీ) ఉంటుందన్నారు. పరీక్ష నిర్వహణ తేదీని తదుపరి తెలియజేస్తామని పేర్కొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank కడప మెయిన్-II బ్రాంచ్, 7 రోడ్స్, కడప-516001. ఫోన్: 9440905385.

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **కెనరా బ్యాంక్, కడప మెయిన్–II బ్రాంచ్** వారికి (1) ఋణగ్రహీత: మెస్సర్స్ కెఎస్‌వి క్రషర్స్, ప్రొప్రయిటర్: శ్రీ కె శివ ప్రశాంత్ & హామీదారులు: శ్రీమతి కె రమాదేవి, శ్రీ వి శ్రీనివాసరెడ్డి మరియు (2) ఋణగ్రహీత: మెస్సర్స్ శరణ్ మినరల్స్, ప్రొప్రయిటర్: శ్రీమతి కె రమాదేవి & హామీదారు: శ్రీ కె శివ ప్రశాంత్ వారు తేది 15-07-2023 నాటికి చెల్లించవలసిన బకాయి రూ.**29,42,19,318/-** + వడ్డీ మరియు ఖర్చులను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, కడప మెయిన్-II బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని **23.08.2023** వ తేదీన "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీత & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 23.08.2023, ఉ॥ గం. 10.30 ని.లకు
ధరావత్తు సొమ్మును సమర్పించుటకు ఆఖరి తేది: 21.08.2023, సా॥ 4.00 గం.ల లోపు

బ్యాంక్‌కు తెలిసిన మేరకు తాకట్టు ఋణభారాలు లేని స్థిరాస్తి వివరములు:

అనంతపురం జిల్లా, రాయదుర్గం రెవిన్యూ సబ్-డిస్ట్రిక్ట్, డి హిరేహాళ్ మండలం, డి హిరేహాళ్ పంచాయితీ, ఎస్ఎస్‌పి స్పాంజ్ ఐరన్ యూనిట్ ఫ్యాక్టరీ ప్రక్కన, సర్వే నెం.94 & 97 నందు శ్రీ కె శివ ప్రశాంత్ పేరున గల ఎ. 14.21 సెంట్లు (సర్వే నెం.94లో ఎ. 7.59 సెంట్లు మరియు సర్వే నెం.97లో ఎ. 6.62 సెంట్లు) వ్యవసాయ భూమి. హద్దులు: తూర్పు: గొల్ల సనప్పగారి అంజినయ్య భూమి, దక్షిణం: శివ ప్రశాంత్ భూమి, పడమర: కె నరసింహులు భూమి, ఉత్తరం: వంకా. (కె.ఎస్.వి క్రషర్స్ & శరణ్ మినరల్స్ రెండింటికి కామన్ కొలేట్రాల్ ఆస్తి)

రిజర్వు ధర: రూ. 1,40,00,000/- **ధరావత్తు సొమ్ము: రూ. 14,00,000/-**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, కడప మెయిన్-II బ్రాంచ్, చీఫ్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ల్యాండ్ లైన్ నెం: 08562-241458, మొబైల్ నెం: 7710007770. ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్: https://www.bankeauctions.com, శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 15-07-2023, ప్రదేశం: కడప — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

EDUCATION

HOME TUITIONS
■ Inter, Diploma, 10th Maths. General & Home Tuitions are Available. Timings are your Choice. Cell : 9505277169, 7989646177. [A-776780]

B.Tech/B.Pharmacy
■ AP EAPCET లో క్వాలిఫై అయితే ఫ్రీ ఎడ్యుకేషన్, క్వాలిఫై కాకుంటే హాస్టల్ ఫీజుతో B.Tech., B.ఫార్మసీ చదివే అవకాశం. Q: ఇంటర్, MPC/Bi.PC. # సంప్ర: జి. మురళీ, 9030661651, ATP. [A-2580]

MLT/MPHW ADMISSIONS
■ ఇంటర్ ఫెయిల్ అయిన స్టూడెంట్స్‌కి MLT (బ్లడ్ టెస్ట్ కోర్స్) MPHW (నర్సింగ్ కోర్స్) కి అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఫ్రీ హాస్టల్ వసతి కలదు. సంప్ర : 8121661651, ATP. [A-2586]

DMLT ADMISSIONS
■ DMLT (Lab Technician) - 2 years. Paramedical Course. Eligible: Any Inter. SEEDS COLLEGE, ATP. Cell: 9440255034, 8897761840. [A-776778]

B.Sc / GNM (NURSING)
■ AP EAPCET లో క్వాలిఫైడ్ స్టూడెంట్స్ కి B.Sc (నర్సింగ్) క్వాలిఫై కానీ వారికి B.Sc. (MLT), BTP (ఫిజియోథెరపీ) GNM (నర్సింగ్) ఫ్రీ ఎడుకేషన్, కాలేజీలో హాస్టల్ కలదు. సంప్ర : జి. మురళీ. సెల్ : 9030661651, ATP. [A-2585]

శ్రీ శ్రీనివాస ట్యుటోరియల్
■ Chemistry / Physics - Coaching for NEET / JEE (Mains & Adv) to Inter, 1st, IInd Year, M.P.C., Bi.P.C. Students, Add : Opp. Vishal Mart, ATP. Ph : 9618562274, 8500140577. [A-7573]

PARAMEDICAL
■ B.Sc Nursing,BPT& Paramedical Courses Available. DMLT, Anesthesia, Dialysis, Cardiology, Cathlab, Opthalmic. Any Inter Eligible, Tirupati, 7416478396, 7416478395. [T-1468]

REAL ESTATE

స్థలం అమ్మబడును
■ అనంతపురము, జీసెస్‌నగర్, సిమెంట్ గోడౌన్ దగ్గర్లో 33X66'=5 సెంట్లు స్థలం, దక్షిణం 20 అ॥ రోడ్డు అమ్మకానికి కలదు. బ్యాంక్ లోన్ ఇప్పించబడును : 9000223306. [A-987]

■ అనంతపురములో KLD రోడ్డు, బాలాజీ విల్లాస్ ఎంట్రెన్స్ ఎదురుగా, 2.75 సెంట్లలో తూర్పు ఫేస్ డబుల్ బెడ్‌రూమ్, కార్ పార్కింగ్ గల కొత్త ఇల్లు అమ్మబడును. (68 లక్షలు) 7013588435. [A-776724]

■ అనంతపురము, రామ్‌నగర్ మెయిన్ రోడ్డులో గణేష్ హోటల్ ప్రక్కన తూర్పు ముఖం గల స్థలం అమ్మబడును. కొలతలు : 30x60. Contact No. 9393733369. [A-7570]

■ అనంతపురం టౌన్‌కు దగ్గర్లో, బ్రాహ్మణపల్లి వద్ద, స్కంద వెంచర్ నందు, సాయికుటీర్ - A బ్లాక్ నందు ప్లాట్ నెం. 127, సౌత్+వెస్ట్ కార్నర్ ప్లాటు, మొత్తం 4.5 సెంట్లు అమ్మకమునకు కలదు. డైరెక్ట్‌గా సంప్ర॥ 7989224554. [A-965]

RENT / SEAL
■ శిల్ప లేపాక్షినగర్ SK యూనివర్సిటీ రోడ్డు, అనంతపురము, వుడ్ వర్క్ కలిగిన డూప్లెక్స్ ఇల్లు అద్దెకు / అమ్మకానికి కలదు. ఫోన్.9381384041 [HA-3216]

PLOT FOR SALE
■ అనంతపురం, రాచనపల్లి గ్రామం, పొలం సర్వే నం. 137/3, 137/4, 137/5, 137/7, భ్రమరాంబ మల్లికార్జున కాలనీ ప్లాట్ నం. 160, 161, (8సెంట్లు) బళ్ళారి రోడ్డు సమీపంలోగలవి. Brokers Excuse. ఫోన్ : 9010464131 [H-781347]

SERVICES

శుభవాస్తు
■ ధన, కనక, ఐశ్వర్యము, సంతానం ఆరోగ్యం, వ్యాపార అభివృద్ధికి, పాత ఇంట్లో మార్పులు, కొత్త ఇల్లు కట్టుటకు, ఇల్ల స్థలాలకు వాస్తు చెప్పబడును. 9701436545. [A-776764]

BUSINESS OFFER
■ S.Foundation కంపెనీకి ప్రాతినిధ్యంవహించడానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో కనీస అర్హతను కల్గి మంచి నైపుణ్యం కల్గిన ఏజెంట్స్ కావలెను. జీతం+Incentives ఇవ్వబడును. 9045058168. [T-1191473]

■ హైదరాబాద్‌లో కొత్తగా ప్రారంభించిన కంపెనీ కొరకు బిజినెస్ పార్టనర్స్ & ఇన్వెస్టర్స్ (పెట్టుబడి దారులు) కావలెను. రమ్య : 8143614379 [HA-13942]

WANTED
■ SBI LIFE ఆఫీస్ శాఖలో అడ్వయిజర్స్ నియామకాలు జరుగుచున్నవి. SBI లైఫ్ ఫైనాన్షియల్ అడ్వయిజర్స్ (పార్ట్) ఫుల్ టైమ్‌గా చేరండి. ప్రతి నెల రూ॥ 20,000 నుండి 50,000 వరకు అందరూ అర్హులే Qua: 10th సంప్ర: ఆర్. బాలజ్యోతి, సెల్ : 7358854006. [A-776779]

■ Wanted Teachers: Maths (Higher) and Lower (All Subjects). Free food and accommodation and good salary. Cont: 9110557746. [A-2616]

■ కాలేజీలో పనిచేయుటకు వార్డెన్స్, ట్యూటర్స్, అటెండర్స్ కావలెను. సంప్ర : 9866117303, 6281158454. [A-7572]

■ డైలీ ఫైనాన్స్ కలెక్షన్ కొరకు & కార్ డ్రైవర్‌గా ఆసక్తి గల యువకులు కావలెను Q: 10th, ఫుల్‌టైమ్ వర్క్, జీతం 8-10 వేలు. # D మార్ట్ వెనుక, ATP సెల్ : 9676341593. [A-776781]

■ ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ కొరకు అనంతపురం & సత్యసాయి జిల్లాలలో కలెక్షన్ & సీజింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. వెంటనే సంప్ర: సెల్: 9492772884. [A-776785]

■ స్మార్ట్ మొబైల్ ఉన్న మహిళలకి పార్ట్ టైం జాబ్స్ కలవు. టార్గెట్స్ లేవు, మంచి కమీషన్ ఇవ్వబడును. వెంటనే సంప్ర : 9030661651, అనంతపురము. [A-991]

■ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను శ్రీకంఠం సర్కిల్, ATP షోరూమ్ కొరకు, అనుభవం గల 35-40 సం॥లోపు లోకల్ వారు మాత్రమే. Q:ఇంటర్ 12గం॥ డ్యూటి. సెల్: 8179290778. [A-776787]

■ మా ATP Law Associates సంస్థలో పనిచేసేందుకు Youtube/ ఫేస్ బుక్ / ఇన్‌స్టాగ్రామ్ వీడియో క్రియేటర్స్ కావలెను. సెల్: 9885992991, 9030515722. [A-776783]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ కొరకు ఆఫీస్ కో-ఆర్డినేటర్స్ - 2 No (FM) & టెలికాలర్స్ - 5 No's (FM) అర్జెంట్‌గా కావలెను జీతం: 15K. Q.డిగ్రీ, తెలుగు+ఇంగ్లీష్ + కన్నడ బాగా తెలిసి ఉండవలెను. వెంటనే సంప్రదించండి. సెల్:79934 19438 [A-776784]

■ WANTED Qualified and Experienced Teachers to English, Maths, Vignana Bharati Vidyalayam, Bathalapalli. Mobile: 9440360616. [C-1216593]

■ షిర్డీసాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీవార్డెన్స్, ఆయాలు, భార్యభర్తలు, డ్రైవర్స్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-11279]

■ MS కంపెనీ నందు ఇంటి నుండి పార్ట్‌టైమ్/ ఫుల్ టైమ్‌వర్క్ చేయుటకు టెలికాలర్స్ కావలెను. మేల్/ ఫిమేల్, Qly: 10th, జీతం: 16,000 -18,000, Ph: 9948969231, 8008860389 [HA-400]

■ Wanted Lady Teachers with Good Communication skills. Q: Any Degree # Janani Pre-School, Adarsh Nagar, ATP Town. Ph : 8886333585 / 35. [A-776786]

■ JOB Opportunities for ITI Diploma, Inter, Degree, P.G, B.Tech, MBA, MCA, ..Etc.., Contact: B.Srinivas. Ph:6301085002. [A-776782]

■ అనంతపురంలో ప్రముఖ సంస్థ నందు టెలికాలర్స్ గా పనిచేయుటకు యువతీ యువకులు కావలెను. జీతం: 8,000 + ఇన్సెంటివ్స్. నో టార్గెట్. సెల్: 9849156142, ATP. [A-988]

■ Urgent Requirement for Newly Started Recovery Company, For Male Staff only, Q: Degree, A: Below 35yrs, Work-Bank Work, ✆ 63053 52979. [T-731]

■ గుంటూరు సమీపములో గల ఆఫీసులో ఉండి పనిచేయుటకు టైపింగ్, డ్రైవింగ్ చేయగల జూనియర్ లాయర్లు & కనీసం 10th చదివిన డ్రైవర్లు కావలెను. ✆ 7207007725 / 9666114383 [G-781708]

■ అనంతపురం నందు HP గ్యాస్ లారీలు నడుపుటకు HMV లైసెన్స్ కలిగిన హెవీడ్రైవర్లు కావలెను. నెలకు 20 వేల-30 వేల పైన (జీతం+బత్త) 95151 51065, 77807 15154. [L-798749]

■ ప్రముఖుల ఇళ్ల వద్దనే ఉండి వృద్ధులను, బెడ్ పేషెంట్లను చూసుకొనుటకు M/F కేర్ టేకర్స్, ఆయాలు, నర్సులు కావలెను. జీతం: 14-20K, వసతి + భోజనం, VJA. ✆ 91608 35559, 78158 35561 [B-249]

■ సిమెంట్ ఫ్యాక్టరీలలో అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. జీతం:16వేలు,రూం ఫ్రీ, భోజనం తక్కువ రేటు. సంప్ర॥ పవన్ సెక్యూరిటీ సర్వీస్, బస్టాండ్,గుంతకల్లు.8464835928, 9573131699 [Y-784370]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
హిందూపురం బ్రాంచ్ (1933), గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టిటిడి ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, ఆంధ్రప్రదేశ్ - 515201. E-Mail : iob1933@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హిందూపురం బ్రాంచి వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు తేది:**13-07-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.8,95,803/-** (అక్షరాల ఎనిమిది లక్షల తొంభై ఐదు వేల ఎనిమిది వందల మూడు రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హిందూపురం బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/ఆధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.21-08-2023న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://www.mstcecommerce.com/auctionhome.ibapi నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీ జి. లక్ష్మీపతి, తండ్రి : వేమనారాయణ, డోర్ నెం.5-6-159, వినాయక గుడి దగ్గర, లక్ష్మీపురం, హిందూపురం – 515201. ఋణగ్రహీత/తనఖాదారు పేరు & చిరునామా : శ్రీమతి జి. శ్రీలత, భర్త : జి. లక్ష్మీపతి, డోర్ నెం.5-6-159, వినాయక గుడి దగ్గర, లక్ష్మీపురం, హిందూపురం – 515201.

NPA తేది. 30-06-2016 — డిమాండ్ నోటీసు తేది : 05-01-2017
డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : రూ.17,11,768/-
స్వాధీనత నోటీసు తేది: 22-05-2017
స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: రూ.17,22,500/-

స్థిరాస్తి వివరములు: సత్యసాయి జిల్లా – 515201, హిందూపురం, హిందూపురం మున్సిపాలిటీ, లక్ష్మీపురం, వినాయక గుడి దగ్గర, డోర్ నెం.5-6-159, సర్వే నెం.123-3సి & 124-1ఎ2డి లోని 181.50 చ॥గ॥లు లేదా 1633.50 చ॥అ॥లు లేదా 3.75 సెంట్లు విస్తీర్ణంలో గల ఆర్‌సిసి నివాస భవనం యావత్తు ఆస్తి శ్రీమతి జి. శ్రీలత, భర్త : జి. లక్ష్మీపతి గారికి చెందినది. ఆస్తి హద్దులు: ఉత్తరం : ప్లాట్ నెం.12 & 16, దక్షిణం: 40 అ॥ల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.15, పడమర : ప్లాట్ నెం.13.

రిజర్వుధర: రూ.35,15,000/- ధరావత్తు ధర : రూ.3,51,500/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-

ఇ– వేలం తేది మరియు సమయం: తేది.21-08-2023, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు మరియు https://www.mstcecommerce.com/auctionhome/ ibapi ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైప్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడీ ఉపయోగించి https://www.mstcecommerce.com/auctionhome/ibapi పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 20-08-2023, సాయంత్రం 4.00 గంటలలోపు జమచేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసినంత వరకు ఎలాంటి ఇబ్బందులు (ఎన్‌కంబరెన్స్) : లేదు
ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.20-07-2023 నుండి
ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:20-07-2023 నుండి
ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.20-08-2023, సా॥ 4.00 గం॥ల వరకు
* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.
* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : (1) https://www.ibapi.in, (2) https://www.mstcecommerce.com/auctionhome/ibapi లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చిరునామా : గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టిటిడి ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, ఆంధ్రప్రదేశ్ - 515201. ఫోన్ :08556-224066, మొబైల్ నెం: 7904301547 లేదా సర్వీస్ ప్రొవైడర్ : మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్, రిజిస్టర్డ్ ఆఫీస్ : 225-సి, ఎ.జె.సి.బోస్ రోడ్డు, కోల్‌కత్త-700020, (టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 13-07-2023, ప్రదేశం : హిందూపురం — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్
హిందూపురం బ్రాంచ్ (1933), గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టిటిడి ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, ఆంధ్రప్రదేశ్ - 515201. E-Mail : iob1933@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హిందూపురం బ్రాంచి వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు తేది:**14-07-2023** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.91,25,555.10** పై (అక్షరాల తొంభై ఒక్క లక్షల ఇరవై ఐదు వేల ఐదు వందల యాభై ఐదు రూపాయల పది పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, హిందూపురం బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/ఆధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.22-08-2023న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://www.mstcecommerce.com/auctionhome.ibapi నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు & చిరునామా : శ్రీ పి. మురళీధర్ శాస్త్రి, తండ్రి : పి. నారాయణ శాస్త్రి, డి.నెం.26-4-817, బాలాజీ నగర్, విష్ణు థియేటర్ వెనుక, హిందూపురం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా – 5215201, ఆంధ్రప్రదేశ్. తనఖాదారు పేరు & చిరునామా : శ్రీ పి. మురళీధర్ శాస్త్రి, తండ్రి : పి. నారాయణ శాస్త్రి, డి.నెం.26-4-817, బాలాజీ నగర్, విష్ణు థియేటర్ వెనుక, హిందూపురం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా – 5215201, ఆంధ్రప్రదేశ్.

NPA తేది. 19-12-2015 — డిమాండ్ నోటీసు తేది : 08-12-2016
డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : రూ.50,78,770/-
స్వాధీనత నోటీసు తేది: 04-03-2017
స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: రూ.52,24,072/-

స్థిరాస్తి వివరములు: అనంతపురం ఆర్‌డి మరియు హిందూపురం ఎస్ఆర్‌డి, హిందూపురం మండలం, గొల్లపురం గ్రామ పంచాయితీ, గొల్లపురం ఇండస్ట్రియల్ ఎస్టేట్, రైల్వేలేన్ మరియు ఎ.పి. ట్రాన్స్‌కో దగ్గర, సర్వే నెం.2-1 లోని మొత్తం 3.79 ఎకరాలు లేదా 379 సెంట్ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం శ్రీ పి. మురళీధర్ శాస్త్రి, తండ్రి : లేటు పి. నారాయణ శాస్త్రి గారి పేరున కలదు. ఆస్తి హద్దులు: తూర్పు : రైల్వే లైన్, దక్షిణం: కుమారి మోపురప్ప గారి భూమి, పడమర : నేసే చిన్న నారాయణప్ప గారి భూమి, పడమర : చాకలి వెంకటేశులు గారి భూమి.

రిజర్వుధర: రూ.74,89,000/- ధరావత్తు ధర : రూ.7,48,900/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-

ఇ– వేలం తేది మరియు సమయం: తేది.22-08-2023, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ల వరకు మరియు https://www.mstcecommerce.com/auctionhome/ ibapi ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైప్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడీ ఉపయోగించి https://www.mstcecommerce.com/auctionhome/ibapi పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 21-08-2023, సాయంత్రం 4.00 గంటలలోపు జమచేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసినంత వరకు ఎలాంటి ఇబ్బందులు (ఎన్‌కంబరెన్స్) : లేదు
ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.21-07-2023 నుండి
ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:21-07-2023 నుండి
ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.21-08-2023, సా॥ 4.00 గం॥ల వరకు
* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.
* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : (1) https://www.ibapi.in, (2) https://www.mstcecommerce.com/auctionhome/ibapi లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చిరునామా : గ్రౌండ్ ఫ్లోర్, ఎస్.నెం.114-1ఎ1ఎ, మున్సిపల్ ఆఫీస్ & టిటిడి ఎదురుగా, శ్రీనివాస నగర్, హిందూపురం, ఆంధ్రప్రదేశ్ - 515201. ఫోన్ :08556-224066, మొబైల్ నెం: 7904301547 లేదా సర్వీస్ ప్రొవైడర్ : మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్, రిజిస్టర్డ్ ఆఫీస్ : 225-సి, ఎ.జె.సి.బోస్ రోడ్డు, కోల్‌కత్త-700020, (టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 14-07-2023, ప్రదేశం : హిందూపురం — సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్